ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగాం




ఉమ్మడి వరంగల్ జిల్లా

మంగళవారం 17,ఫిబ్రవరి, 2026

## వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా

# పాలకుర్తి సారంగపాణి

## వైస్ చైర్ పర్సన్ గా నేతావత్ శిభారాణి-రాజేందర్







1వ వార్డు కౌన్సిలర్
బెజ్జం పాపారావు



2వ వార్డు కౌన్సిలర్
బూక్యా జ్యోతి-నవీన్ నాయక్



3వ వార్డు కౌన్సిలర్
గుజ్జ వీరరాఘవరావు



4వ వార్డు కౌన్సిలర్
నునావత్ కమిలీ-కీమా



6వ వార్డు కౌన్సిలర్
మాలోత్ దేవేందర్



7వ వార్డు కౌన్సిలర్
తిరుపతి సురేశ్



9వ వార్డు కౌన్సిలర్
చిలువేరీ రమ



10వ వార్డు కౌన్సిలర్
తుమ్మల అరుణ



11వ వార్డు కౌన్సిలర్
సిలువేరు కుమారస్వామి



12వ వార్డు కౌన్సిలర్
తిరుపెల్లి వాణి

### ప్రశాంతంగా వర్ధన్నపేట మున్సిపల్ ప్రత్యేక సమావేశం

### సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన ప్రిసైడింగ్ అధికారులు

### వర్ధన్నపేట చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నిక

**వరంగల్ ప్రతినిధి,16 ఫిబ్రవరి, తరంగాలు** : వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, మున్సిపాలిటీ ప్రత్యేక సమావేశం సోమవారం పూర్తయ్యాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం, చైర్ పర్సన్/వైస్ చైర్ పర్సన్ ల ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద మార్గనిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.వర్ధన్నపేట, పురపాలక సంఘం సమావేశానికి వరంగల్ ఆర్డీఓ సుమా ప్రిసైడింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11.00 గంటలకు ప్రత్యేక సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆయా పార్టీల వారీగా సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో ప్రిసైడింగ్ అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఎక్స్ అఫీషియో సభ్యులుగా హోదా కలిగిన ఎమ్మెల్యే సైతం స్పెషల్ మీటింగ్ లకు హాజరై చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో పాల్గొన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు ఎన్నిక ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపారు.మధ్యాహ్నం 12.30 గంటలకు సరిపడా కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ నగర చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి పేరును ఆ పార్టీకి చెందిన సభ్యుడు మాలోతు దేవేందర్ ప్రతిపాదించగా, బెజ్జం పాపయ్య బలపర్చారు. అలాగే, బిఆర్ఎస్ పార్టీ నుండి బి ఫామ్ సకాలంలో రానందు వల్ల బి ఆర్ ఎస్ తరపున ఎన్నికల బరిలో నిలుచున్న చైర్మన్ అభ్యర్థిగా గుజ్జ వీరన్న పేరును స్వతంత్ర అభ్యర్థిగా పరిగణిస్తూ బానోతు జ్యోతి ప్రతిపాదించగా, చిలువేరు రమ బలపర్చారు.కాంగ్రేస్ పార్టీ నుంచి మాత్రమే విప్ జారీ చేయడం జరిగిందని, ఇతర పార్టీల నుంచి విప్ జారీ చేయబడలేదని ఈ సందర్భంగా ఆర్డీఓ సుమా పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున చైర్పర్సన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాలకుర్తి సారంగపాణి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 5 గురు, స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందిన నేతావత్ షిబారాణి, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు చెయ్యి ఎత్తు విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 7 గురి మద్దతు ఉండడంతో పాలకుర్తి సారంగపాణిని వర్ధన్నపేటపురపాలక సంఘం చైర్పర్సన్ గా ఎన్నికైనట్లు ఆర్డీఓ సుమా ప్రకటించారు.అలాగే బిఆర్ఎస్ నుంచి గెలుపొందిన 6 మంది సభ్యులుగుజ్జ వీరన్న కు మద్దతుగా చేతులెత్తే విధానం ద్వారా మద్దతు ప్రకటించారు. అనంతరం వైస్ చైర్మన్ గా స్వతంత్ర అభ్యర్థి నేతావత్ షిబారాణి పేరును కాంగ్రెస్ సభ్యులు నునావత్ కామ్లి ప్రతిపాదించగా, అదే పార్టీ అభ్యర్థి వాణి తిరుపల్లి బలపరిచారు. బిఆర్ఎస్ సభ్యుల తరపున వైస్ చైర్మన్ అభ్యర్థిగా తిరుపతి సురేష్ కు అదే పార్టీ అభ్యర్థిని తుమ్మల అరుణ ప్రతిపాదించగా, బీఆర్ ఎస్ నుండి చిలువేరు కుమారస్వామి బలపరిచారు. స్వతంత్ర అభ్యర్థి షిబారాణి కు 6 గురు మంది కాంగ్రెస్ సభ్యులతోపాటు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేతులెత్తే విధానంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు చేతులెత్తే విధానం ద్వారా ఓటు వేయడంతో మొత్తం కోరంకు కావలసిన 7 మంది మద్దతు ఉండడంతో నేతావత్ షిబారాణి ని వైస్ చైర్మన్ గా ఎన్నికైనట్లు ఆర్డీఓ సుమా ప్రకటించారు. అనంతరం చైర్పర్సన్ గా ఎన్నికైన సారంగపాణితో, వైస్ చైర్మన్ గా ఎన్నికైన నునావత్ షిబారాణి తో ఆర్డీఓ సుమా ప్రమాణ స్వీకారం చేయించారు.ఈసందర్భంగా వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన చైర్పర్సన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్ పర్సన్ నునావత్ షిబారాణి-రాజేందర్ తో పాటు కౌన్సిలర్లకు శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, క్షేత్రస్థాయిలో స్వీయ పర్యవేక్షణ జరుపుతూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ నడుమ పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. చైర్ పర్సన్/ వైస్ చైర్ పర్సన్ ల ఎన్నికను పురస్కరించుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా మున్సిపల్ కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తును ఏ.సీ.పీ లు నర్సయ్య , సీఐ శ్రీనివాసరావు, వర్ధన్నపేట ఎస్సైలు సాయిబాబు,రాజు, రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్, జఫర్గడ్ ఎస్సై రామారావు,ఇతర పోలీసు అధికారులు పర్యవేక్షించారు.



చైర్మన్, వైస్ చైర్మన్ లకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలుపుతున్న కమిషనర్ సుధీర్ కుమార్

# వర్ధన్నపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

**మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్ పర్సన్ గా నేతావత్ శిభారాణి-రాజేందర్ ఎన్నిక**

**మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ భారీ విజయోత్సవ ర్యాలీ**

**చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట మున్సిపాలిటీ కైవసం చేసుకునే విధంగా కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





**వర్ధన్నపేట ప్రతినిధి,16 ఫిబ్రవరి, తరంగాలు :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంతటా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, నినాదాలతో పట్టణం మార్మోగింది. ప్రజల ఆశీస్సులతో మున్సిపాలిటీ పీఠాన్ని గెలుచుకున్నామని, ఇది పార్టీ శ్రేణుల కృషి, కార్యకర్తల త్యాగాల ఫలితమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు అభివృద్ధికి అనుకూలమని, వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలిపారు.అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.6 వార్డులో ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేపట్టిన కౌన్సిలర్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పార్టీ శ్రేణులకు, నాయకులకు, కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన నేతావాత్ శిభారాణిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.కొంతమంది వ్యక్తులు వెన్నుపోటు రాజకీయాలకు పాల్పడి అసత్య ప్రచారాలు నిర్వహించినా ప్రజలు వాటిని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేశామనే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, తాము ఎప్పుడూ రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలోనే పనిచేస్తామని స్పష్టం చేశారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.వర్ధన్నపేట కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర పోషించిన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయూబ్లకు, అలాగే మండలాధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన, మహిళా విభాగాల ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.వర్ధన్నపేట పట్టణ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అహర్నిశలు శ్రమించి వర్ధన్నపేటను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక, ప్రజాకేంద్రిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.









